# రుక్మిణి మొగుడు

రుక్మిణి అంటే పరంధామయ్య గారి పుత్రికా రత్నం.

అందంలో రత్నం. చదువులో వజ్రం.

ఆ పిల్లకి ఒక అన్న. ఒక తమ్ముడు.

ఇద్దరూ చదువులో చట్టుబండలు.

ప్రయోజకత్వంలో పేడసుద్దలు.

రుక్మిణి ఎదిగింది.

పెళ్ళీడుదాకా ఎదిగింది.

ఎదిగి, ప్రశ్నార్థకంలా "నా సంగతే మిటన్నట్లు" ఆ నట్టింట్లో నిలబడింది.

నివ్వెరబోయారు తల్లిదండ్రులు.

బుర్రలు గోక్కున్నారు అన్నలు.

వాడలో పేరంటాళ్ళు "పెళ్ళెప్పుడని" కనగ్గింజలు షోకుగా నముల్తూ పదే. పదే అడిగేరు. "మాకు పప్పన్నం ఎప్పు డయ్యా పరంధామయ్యా" అని పెద్దలడుగుతుంటే, ఆయనకి పెదవులు విడలేదు.

ఉన్నవాళ్ళందరికీ కొండమీద కోతులు దదవక దిగివస్తాయి.

లేనివాడికి ప్రశ్నే లేదు.

మధ్యవాళ్ళు మాల కాకులకోసం వెతుకుతున్నా. దొరకటం మహా దుర్లభం. పరంధామయ్య పరిస్థితి అలాగే అయింది.

"నా చెల్లెలికి డాక్టరుని తీసుకొస్తాను" అని సొరకాయలు కోస్తాడు అన్న.

"కాదు, ఇంజనీరుని తెస్తాను" అని కీరకాయలు కోస్తాడు తమ్ముడు.

రుక్మిణికి మాత్రం అనుమానం. "అసలు వీళ్ళు పెళ్ళికొడుకు అనేవాణ్ణి తెస్తారా" అని. తల్లిదండ్రులు వ్యర్థ ప్రయత్నాలు చేస్తున్నారు. ఆశలు పెరుగుతున్నాయేగాని, అవకాశాలు దొరకటం లేదు. వచ్చేవాడికి పిల్లకన్నా ముందు పైన కనిపించాలి, కంటికింపుగా కనిపించి. పెద్దమొత్తం వీనుల విందుగా కనిపించాలి.

పెద్దవాడు చేసిన ప్రయత్నమూ లేదు.

చిన్నవాడు పడిన కష్టమూ లేదు.

రుక్మిణికి మొగుడు రాలేదు.

ఆలోగా పెద్దవాడికో సంబంధం వొచ్చింది.

తమ్ముడితో వాదించడం మానేసి పెళ్ళి చేసుకున్నాడు.

రెండోవాడు ఎవరితో వాదించాలో తెలియక నోరు మూసుకున్నాడు తల్లిదండ్రులు గుండెలమీద కుంపటిని మోస్తున్నారు.

రుక్మిణి ఎదుగుతోంది.

ఆ అమ్మాయి తోటి ఆడపిల్లల పెళ్ళిళ్ల

కాటూరు రవీంద్ర-త్రివిక్రమ్

అయినాయి. కాపురాలు చేసుకుంటున్నారు పిల్లల్ని కంటున్నారు. రుక్మిణి ఆశల మాదిరే చెట్లు చిగుర్చుతున్నాయి. ఆకులు రాలుస్తున్నాయి. మోడు వారుస్తున్నాయి.

చిన్నవాడికి కూడా పెళ్ళి అయిపోయింది.

చెల్లెల్నిగురించి మాట్లాడటం పూర్వమే మానేశాడు.

ఇప్పుడు ఆలోచించటంకూడా మానేశాడు.

కొత్తకాపురం కొత్త కోరికలు. గుబాళింపులు. అతని జీవితాన్ని నింపి వేస్తున్నాయి.

అన్నకిప్పుడు ఒక ఆడపిల్ల.

ఆ పిల్లతో ఆస్తమానం ఆడుకుంటాడు.

నీళ్లు పోస్తాడు. తల దువ్వుతాడు. పూలు పెడతాడు. గొంతెత్తి కఠోరస్వరముతో, అపస్వరాలతో లాలి పాటలూ, జోలపాటలూ పాడి అలసిపోతుంటాడు.

రుక్మిణి ఎదుగుతోంది.

వసంతాలను లెక్కిస్తూ ఎదుగుతోంది.

పున్నమికి సముద్రంలా ఉంటుందామె వయసు మళ్ళని మనసు.

అమావాస్యకి. ఆరిపోలేని దీపంలా మినుకు మినుకుమంటూ ఉంటుందామె ఆశ.

వెలుగు - చీకటి.

ఎండ, వాన.

---

ఫస్టు తారీఖు జీతం అందుకున్న హుషారులో క్లబ్బులో స్నేహితులతో అర్ధరాత్రి వరకూ పేకాడుతూ ఉండి పోయాడు. రమణయ్య ఆట రసవత్తరంగా సాగుతోంది. అప్పటికే రమణయ్య చాలా డబ్బు పోగొట్టుకున్నాడు. ఇంతలో ఓ స్నేహితుడు పడుతూ లేస్తూ వచ్చి "రమణయ్యా! పారిపో! నీ భార్య వచ్చేస్తుంది" అన్నాడు కంగారుగా వణుకుతూ. రమణయ్య గుండెల్లో డప్పులు మ్రోగాయి. అదిరిపడి లేచి పరుగెత్తసాగాడు. వెంట పడింది రమణయ్య భార్య కాంతమ్మ. అనేక వీధుల్లో రేసు గుర్రంలా పరుగెత్తాడు రమణయ్య. అయినా వదల్లేదు కాంతమ్మ. చివరకు ఒక సర్కస్ కంపెనీ దగ్గరకు వచ్చి ఆగాడు రమణయ్య. గేటు దూకి లోనికి పారిపోయాడు. కాంతమ్మ కసిగా రాత్రంతా బయట కాపలా కాసింది. తెల్లవారింది. కాంతమ్మ రమణయ్యను వెదుక్కుంటూ సర్కస్ కంపెనీ లోపలకు వెళ్ళింది. అక్కడ రమణయ్య ఒక బోనులో సింహం కడుపుపై తలపెట్టుకుని నిశ్చింతంగా నిద్ర పోతున్నాడు. ఆ సన్నివేశం చూసిన కాంతమ్మ ఉడికిపోతూ "ఛీ! పట్టి పిరికి మనిషి!" అని తిట్టుకుంటూ వెళ్ళిపోయింది.

—రంకిరెడ్డి రాము, కాకినాడ-3.




వెన్నెలలో తాపం.

చీకటిలో తపన.

ఎండలో ఉత్సాహం.

వానలో దిగులు.

అంతలో ఆశనిపాతంలా తండ్రి మరణం.

తల్లి జీవచ్ఛవంలా అయిపోయింది.

రుక్మిణి తల్లి గుండెల్లో తలదాచుకుంది.

రాలే ఆకులకోసం కాలం ఆగుతుందా?

ఆగని కాలం ఆశల్ని నెరవేరుస్తుందా?

రుక్మిణి ఎదుగుతోంది.

ఆమె అందం మెల్లగా తరుగుతోంది.

చిన్నవాడు ఉన్నదాన్ని పంచుకొని విడిపోయాడు.

విడిపోయేముందు తన చెల్లెళ్ళ బాధ్యత చెరొకరు పంచుకోవాలని పట్టుపట్టాడు అన్న.

పెద్దలముందు నిలబెట్టి ఆ మాటలే చెప్పాడు తమ్ముడికి.

తమ్ముడు తీవ్రంగా ఆలోచించి "అయితే అమ్మని తీసుకెళతా" నన్నాడు.

"ఈ ముసల్ది ఎన్నాళ్ల బ్రతుకుతుంది లే" అన్న భరోసా.

పెద్దవాడికి చాలా సంతోషం కలిగింది.

"ముసల్ది ఎలాగూ పనిపాటలు చెయ్యదు. రుక్మిణి ఉంటే యిల్లంతా చక్కదిదుతుంది. తిండి దండగలేదు" అని ఆనందం.

రుక్మిణి ఎదగడం మానేసి, ఆలోచించటం మొదలెట్టింది.

దొడ్లో మామిడిచెట్టుంది.

ఆ చెట్టుని బలంగాపట్టుకుని మాధవీ లతఉంది. నీళ్ళుపోస్తూ అనుకుంది రుక్మిణి.

"ఈ చెట్టుకి ఈ మాధవీలతను ఎవరు పాతించారు?"

ఆ లతను అక్కడ పుట్టడం చూసింది తను ఎవ్వరూ పాతించకుండానే దృఢంగా పెనవేసుకుపోయిందని.

ఇన్నాళ్ళకు రుక్మిణికి మొగుడు దొరికేడు.